

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ
# జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక



విలేకరులు కావలెను
తెలంగాణ జీవగడ్డ పేపర్, చానల్‌లో పనిచేయుటకు జిల్లా స్టాఫర్స్, ఆర్సీలు, మండల రిపోర్టర్స్ కావలెను. ఆసక్తి గలవారు వెంటనే కాల్ చేయండి 79936 13224



ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , సోమవారం 16-03-2026 సంపుటి :02 సంచిక : 160 పేజీలు :04 వెల : 3.00





హైదరాబాద్, మార్చి15 : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు రేపటి(సోమవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలు ఉదయం 11:45 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఈ సారి అసెంబ్లీకి కొత్త గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తొలిసారి రావడం విశేషం. గవర్నర్ ప్రసంగంతో ఉభయ సభలు ప్రారంభం కానున్నాయి. పదిరోజుల పాటు సమావేశాలను నిర్వహించాలనే యోచనలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉంది. సభ ప్రాంగణంలో రేపు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అయితే ఈ విగ్రహ రూపాన్ని బీఆర్ఎస్ నేతలు వ్యతిరేకిస్తున్నారు.




## బిల్లులు సరిగా రాక రద్దు చేసుకుంటున్న లబ్ధిదారులు

## హనుమకొండ జిల్లాలో ముందుకు సాగని పథకం

## 9,860 ఇళ్లలో పూర్తయినవి 260, వివిధ దశల్లో ఉన్నవి 3,099

## పూర్తయిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు సైతం కేటాయించని వైనం

రాజకీయాల కోసం

# డ్రగ్స్ కేసులా?

## రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్, మార్చి15:** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో డ్రగ్స్ పార్టీ తీవ్ర కలకలం సృష్టించింది. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా స్పందించారు. డ్రగ్స్ మహమ్మారిపై తన నిబద్ధతను చాటుతూనే.. ఈ అంశాన్ని రాజకీయం చేస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

2 లో

# మర్యాదలు ఇచ్చిపుచ్చుకోండి

ప్రజాస్వామ్య భారతంలో 1950 జనవరి 24 కీలకమైన రోజు. ఆ ఉదయం 11.30 ప్రాంతంలో చోటుచేసుకున్న ఓ సంఘటన భవిష్యత్తులో ఎదురయ్యే పాలకుల అధిపత్య సవాళ్లు ఎలా ఉంటాయన్న సంకేతాన్ని ఇచ్చింది. ఆ రోజు రాజ్యాంగ సభ చివరి సమావేశం. సిద్ధం చేసిన రాజ్యాంగ ప్రతిపై సంతకాలు చేయాల్సిన సమయం. ఉత్సాహంతో కావొచ్చు.. మరేదైనా కారణంతో కావొచ్చు.. దేశ ప్రధానిగా ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ రాజ్యాంగ ప్రతి మీద తొలిగా సంతకం చేశారు. కానీ, మొదట సంతకం చేయాల్సింది రాష్ట్రపతిగా అధికారిక ప్రకటన వెలువడిన బాబూ రాజేంద్రప్రసాద్. అంతేకాదు.. ఆయన రాజ్యాంగ పరిషత్ చైర్మన్ కూడా. అందులో ప్రధాని నెహ్రూ సభ్యుడు మాత్రమే తన కంటే ముందే ప్రధాని నెహ్రూ సంతకం చేయటంతో, ఆ సంతకానికి పై వరుసలో ఖాళీ లేకపోవటం బాబూ రాజేంద్రప్రసాద్ గమనించారు. దీంతో, నెహ్రూ సంతకం పక్కన ఓ చిన్న బాణంలాంటి గుర్తు గీసి.. తన సంతకాన్ని పైన చేశారు. అలా చేయటం ద్వారా ప్రాధాన్య క్రమంలో ఎవరు ఏమిటన్నది కూడా చెప్పేశారు. నిశ్శబ్దంగా జరిగిపోయిన ఈ ఘట్టం వెలుగు చూడటానికి మూడు దశాబ్దాలకు పైనే పట్టింది. ఈ ఉదంతాన్ని రాజేంద్రప్రసాద్ వివాదంగా మార్చాలని అనుకోలేదు. ఆ తర్వాత నెహ్రూతో కలిసి గణతంత్ర వేడుకల్లోనూ పాల్గొన్నారు. అలా అని జరిగిన విషయాన్ని ఆయన మర్చిపోలేదు. భవిష్యత్తులో ఇలాంటివి జరగటానికి వీల్లేని ఏర్పాటు చేయాలనుకున్నారు. సంతకాల ఘట్టం ముగిసిన 48 గంటల్లోనే, అంటే, 1950 జనవరి 26 మధ్యాహ్నం హోం మంత్రిత్వ శాఖ తన మొదటి 'వారెంట్ ఆఫ్ ప్రెసిడెన్స్' గెజిట్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం, ప్రోటోకాల్‌లో మొదటి స్థానంలో రాష్ట్రపతి.. రెండో స్థానంలో ఉపరాష్ట్రపతి.. మూడో స్థానంలో ప్రధానమంత్రి ఉంటారు. ఒక్కముక్కలో చెప్పాలంటే, భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యల్ని అంచనా వేసి.. ఇలా మొగ్గలోనే తుంచేశారు.

ప్రముఖ చరిత్రకారుడు రామచంద్ర గుహ రాసిన "ఇండియా ఆఫ్టర్ గాంధీ" పుస్తకంలో ఈ సంతకం ఉదంతాన్ని ప్రస్తావించటంతో అది అందరికీ మరింత విశదంగా తెలిసింది. ప్రధానిగా కార్యనిర్వాహక అధికారం తనకే ఉండాలని నెహ్రూ భావించేవారు. రాజేంద్రప్రసాద్ మాత్రం రాష్ట్రపతికి రాజ్యాంగబద్ధమైన విశేషాధికారాలు ఉండాలనేవారు. చిన్న చిన్న ప్రోటోకాల్ ఇబ్బందులు అప్పట్లో తలెత్తినా.. ఇద్దరూ మర్యాదస్థులు కావటంతో రచ్చలు రేగలేదు. మరో విధంగా చెప్పాలంటే నెహ్రూ చేసిన ఆ చిన్న పొరపాటు.. భారత ప్రభుత్వం అధికారిక గౌరవ క్రమాన్ని రూపొందించేందుకు కారణమైంది. ప్రోటోకాల్ ఉల్లంఘనలకు చెక్ పెట్టేలా రాజేంద్రప్రసాద్ తీసుకున్న నిర్ణయం భవిష్యత్తులో దేశ ప్రధానిరాష్ట్రపతి మధ్య ఉండే గీతను స్పష్టంగా గీసేందుకు ఉపకరించింది.

ప్రోటోకాల్ కేవలం వ్యక్తులకు ఇచ్చే గౌరవం కాదు. అది ఈ దేశ అత్యున్నత పదవులకు ఇచ్చే రాజ్యాంగబద్ధమైన మర్యాద. కానీ, వ్యవస్థల్ని వ్యక్తుల కోణం నుంచి చూడటం వల్లనే ఇప్పుడు సమస్య వస్తోంది. ఇందుకు రాజకీయం తోడైతే.. మర్యాదలు అభాసుపాలవుతాయి. మనకు మనంగా రాసుకున్న రాతల్ని రాజకీయ ద్వేష భావంతో చెరిపేయటం సరికాదు. ఈ మధ్యన ఈ తరహా ఉదంతాలు ఎక్కువ అవుతున్నాయి. వాటికి రాజకీయ రంగు పులమటమూ పెరిగిపోయింది. తాము అత్యున్నత పదవికి ప్రాతినిధ్యం వహిస్తున్నామన్న విషయాన్ని పూర్తిగా మర్చిపోతున్నారు. తమ వ్యవహారశైలి భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా ఉండాలన్న స్పృహ పూర్తిగా లేకపోతోంది రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పశ్చిమ బెంగాల్‌లో ఎదురైన చేదు అనుభవం మరోసారి మన వ్యవస్థలోని లోపాల్ని ఎత్తి చూపింది. అదే సమయంలో మన రాజ్యాంగ నిర్మాతలు ప్రోటోకాల్‌ను ఎందుకు చట్టబద్ధం చేయలేదన్న సందేహం కలుగుతుంది. భారత రాజ్యాంగం నైతికత, సంప్రదాయాల మీద ఎక్కువగా ఆధారపడి రూపొందింది. అత్యున్నత పదవుల్లో ఉన్నవారు పరస్పర గౌరవ మర్యాదల్ని ఇచ్చి పుచ్చుకుంటారని రాజ్యాంగకర్తలు భావించారు. రాజకీయ ద్వేషాలు ఈ స్థాయికి చేరతాయని వారు ఊహించి ఉండకపోవచ్చు. అందుకే అధికారిక క్రమాన్ని వివరించారు, ఎవరికి ఎలాంటి మర్యాదలు జరగాలన్నది మాత్రమే చెప్పారు. తాము చూపిన మార్గదర్శకాలను ఉల్లంఘిస్తారన్న ఆలోచన అప్పట్లో రాకపోయి ఉండొచ్చు. అందుకే.. ఈ తరహా ఉల్లంఘనలకు శిక్షలు వేయాలన్న ఆలోచనే చేయలేదు.

# మా కొద్దు.. ఈ ఇందిరమ్మ ఇళ్లు!




హనుమకొండ: తలదాచుకునేందుకు గూడు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లు నీడనిస్తాయని ఆశపడ్డారు. కానీ వారి ఆశ నిరాశే అయింది. ఇండ్లు మంజూరైవారు ప్రభుత్వం ఇచ్చే డబ్బుతో ఇళ్లు కట్టుకోవచ్చునని సంతోషపడ్డారు. తాముంటున్న గుడిసెలను తొ లగించి ఆ స్థలంలోనే ఇళ్లను మొదలుపెట్టారు. ఇక అప్పటి నుంచి వారికి చు క్కలు కనిపిస్తున్నాయి. అటు ఇల్లు పూర్తికాక.. ఇటు ఉన్న నీడ కూడా పోయి రెంటికి చెడిన రేవడి చందంగా మారింది. వీరి పరిస్థితిని చూసిన మిగతా లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని మొదలు పెట్టడానికి జంకుతున్నారు. మరికొంత మంది తమకు మంజూరైన ఇళ్లు తమ వల్లకాదని రద్దు చేసుకుంటున్నారు.

**బిల్లుల చెల్లింపులో జాప్యం**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ బిల్లుల చెల్లింపులో తీవ్రజాప్యం జరుగుతోంది. లబ్ధిదారులు మొదట తమ సొంత డబ్బుతో ఇంటి నిర్మాణం చేపట్టిన తర్వాత దశల వారిగా బిల్లులను చెల్లిస్తారు. అయితే పునాదులు పూర్తయిన ఇళ్లకే సకా లంలో మొదటి విడత బిల్లు రావడం లేదు. అది వస్తే తప్పా లబ్ధిదారులు నిర్మాణం విషయంలో ముందుకు వెళ్లలేని పరిస్థితి. బిల్లు కోసం కాళ్లరిగేలా తిరుగుతున్నామని లబ్ధిదారులు వాపోతు న్నారు. సాంకేతిక సమస్యలు, బ్యాంకు ఖాతా వివరాల్లో తప్పులు వల్ల తొలి విడత బిల్లే పెండింగ్‌లో పడుతున్నది. శ్లాబ్ పనులు పూర్తయినా ఇళ్లకు బిల్లుల చెల్లింపులో ప్రాధాన్యత ఇవ్వాలన్న స్ప ష్టమైన ఆదేశాలున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరో పణలు వినవస్తున్నాయి. కొంత ఆర్థిక స్థోమత ఉన్నవారు ఇంటి నిర్మాణాలు చేపట్టినా వారి ఖాతాల్లో అనుకున్న సమయంలో బిల్లుపడకపోవడంతో ఎందుకు ఇంటి నిర్మాణం చేపట్టామా అని తలలు పట్టుకుంటున్నారు. బిల్లుల చెల్లింపు జాప్యంతో నిర్మాణ సామగ్రి ధరలు పెరిగిపోయి ఇళ్ల నిర్మాణంలో ఆశించినంత పురోగతి కనిపించడం లేదు.

**రద్దు చేసుకుంటున్న లబ్ధిదారులు**

బిల్లులు సకాలంలో రావడం లేదని, పైగా ప్రభుత్వం ఇచ్చే రుణసాయం ఏ మూలకు సరిపోదని తెలిసి కొందరు లబ్ధిదారు లు ముందుగానే జాగ్రత్త పడుతున్నారు. ఇళ్ల నిర్మాణాన్ని మొదలు పెట్టకముందే తమకు వద్దని రద్దు చేసుకుంటున్నారు. ఈ మేరకు ఎంపీడీవోలకు లిఖితపూర్వకంగా రాసిస్తున్నారు. ప్రతీ మండలంలో 15 నుంచి 20 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులను రద్దు చేయించుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లను మొదలు పెట్టిన తర్వాత లబ్ధిదారులు పడుతున్న కష్టాలను చూసి తమకు జ్ఞానోదమైందని, అందుకే ముందుగా జాగ్రత్త పడుతున్నామని చెబుతున్నారు.

**పూర్తయినా కేటాయించరా?**

జిల్లాలో డబుల్ బెడ్ ఇళ్ల నిర్మాణ పరిస్థితి కూడా అధ్వాన్నం గా ఉంది. ఏళ్లు గడుస్తున్నా చాలాచోట్ల ఇప్పటికీ పూర్తికాలేదు. పూర్తయిన చోట్ల లబ్ధిదారులకు కేటాయింపులు జరగడం లేదు. జిల్లాకు 4219 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వం కేటాయించింది. రూ.228.27 కోట్ల వ్యయంతో వీటిని చేపట్టాల్సి ఉంది. ఈ ఇళ్లలో ఇప్పటి వరకు 2480కి టెండర్లు ఖరారయ్యాయి. 2158 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. 109 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. 213 ఇళ్ల పనులు అసలే ప్రారంభం కాలేదు. 24 ఇళ్లు పునాదుల వరకు, 7 ఇళ్లు స్తంభాల వరకు, 15 ఇళ్లు గోడల వరకు 63 ఇళ్లు ప్లాస్టరింగ్ వరకు వచ్చాయి.

ఇప్పటి వరకు లబ్ధిదారులకు 1176 ఇళ్లను మాత్రమే కేటాయించారు. ఇంకా 1030 ఇళ్లు కేటాయించా ల్సి ఉంది. వర్ధన్నపేట నియోజకవర్గంలో 72, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 592ఇళ్లు, జిల్లా పరిధిలోకి వచ్చే హుజూరాబా ద్ నియోజకవర్గ పరిధిలోని ప్రాంతాల్లో 10, పరకాల నియోజకవర్గంలో 482, భూపాలపల్లిలో 20 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇప్పటివరకు లబ్ధిదారులకు కేటాయించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మరో 608 ఇళ్లు కేటాయించాల్సి ఉంది. వీటిలో 467 మంది లబ్ధిదారుల జాబితా సిద్ధమైంది. 141 మంది లబ్ధిదారుల జాబితా తయారవుతోంది

**పూర్తయినవి 260 ఇళ్లే..**

హనుమకొండ జిల్లాకు ఇందిరమ్మ మొదటి, రెండో దశ కింద 9,860 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిలో ఇప్పటి వరకు కలెక్టర్ 7,800 ఇళ్లకు ఆమోదం తెలిపారు. ఇంకా 2,060కు ఆమోదం లభించాల్సి ఉంది. ఆమోదం పొందిన ఇళ్లలో ఇప్పటి వరకు 6287కి గృహనిర్మాణ శాఖ మార్కింగ్ ఇచ్చింది. లబ్ధిదారు లు కాళ్లరిగేలా తిరిగిన తర్వాత గానీ ఈ మాత్రం మార్కింగ్ జరిగింది. ఇంకా 1,513ఇళ్లకు మార్కింగ్ ఇవ్వాల్సి ఉంది. వీటికెప్పుడు మార్కింగ్ జరుగుతుందో తెలియదు. మార్కింగ్ తర్వాత 885 ఇళ్ల పనులు బేస్‌మెంట్ లెవల్ కన్నా కింది స్థాయికి రాగా బేస్‌మెంట్ లెవల్‌కు 1,385, గోడల వరకు 685 ఇళ్లు, స్లాబుల వరకు 3,099 ఇళ్లు వచ్చాయి. మొత్తంగా పూర్తయినవి కేవలం 260 ఇళ్లు మాత్రమే. మంజూరైన మొత్తం 9860 ఇళ్లలో వాస్తవంగా పనులు మొదలైంది 5402 (69.20 శాతం) ఇళ్లే..

# రాజకీయాల కోసం డ్రగ్స్ కేసులా?

**హైదరాబాద్, మార్చి15:**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో డ్రగ్స్ పార్టీ తీవ్ర కలకలం సృష్టించింది. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా స్పందించారు. డ్రగ్స్ మహమ్మారిపై తన నిబద్ధతను చాటుతూనే.. ఈ అంశాన్ని రాజకీయం చేస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.డ్రగ్స్ కేసుపై కేటీఆర్ మాట్లాడుతూ.. 'మాదక ద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా మారుస్తాయి. సమాజానికి ఇవి పెను ముప్పు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు కూడా ఇలాంటి వ్యసనాలకు పాల్పడటం దురదృష్టకరం. డ్రగ్స్ వాడకాన్ని, విక్రయాలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ విషయంలో మాకు ఎలాంటి రాజీ లేదు. డ్రగ్స్ కేసులను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై దుష్ప్రచారం జరుగుతోంది. ఈ అంశంలో నీచమైన రాజకీయాల కోసం బీఆర్ఎస్ పార్టీని లాగుతున్నారు. నాపై అసత్య ప్రచారాలు చేసేవారికి చట్టపరమైన నోటీసులు ఇస్తాను. నేను ఏ పరిక్షకైనా సిద్ధం. గతంలోనూ ఇదే విషయం చెప్పాను. డ్రగ్స్ వాడుతున్న వారు లేదా విక్రయిస్తున్న వారెవరైనా సరే.. అలాంటివారికి రాజకీయ నేపథ్యంతో సంబంధం లేకుండా చట్టప్రకారం కఠినంగా శిక్షించాలి' అని అన్నారు.



తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక




## 'సన్‌రైజర్స్' జట్టుకు పాక్ ప్లేయర్

# అబ్రార్ దూరం?

ఇంటర్నెట్ డెస్క్: ది హండ్రెడ్ లీగ్‌లో భాగంగా పాకిస్థాన్ ప్లేయర్ అబ్రార్ అహ్మద్‌ను సన్‌రైజర్స్ లీడ్స్ జట్టు కొనుగోలు చేయడంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యమే దీనికీ ఓనర్. దీంతో పాక్ క్రికెటర్‌ను జట్టులోకి ఎలా తీసుకుంటారని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఆర్‌హెచ్ జట్టుకు బాయ్‌కాట్ చేయాలంటూ ట్వీట్లు చేశారు. ఈ నేపథ్యంలో ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సీజన్‌లో అబ్రార్ అహ్మద్ 'ది హండ్రెడ్ లీగ్'లో ఆడే అవకాశాలు లేవని క్రికెట్ వర్గాల్లో చర్చ నడుస్తోంది.ఇప్పటి వరకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నుంచి అబ్రార్‌కు నిరభ్యంతర పత్రం రాలేదు. ఇంగ్లిష్ లీగ్ సమయంలోనే పాక్ జట్టు వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ ఆడేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంది. దీంతో జాతీయ జట్టు బాధ్యతల నేపథ్యంలో అబ్రార్‌కు ఎన్‌వోసీ ఇవ్వకూడదని పాక్ మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం.'ది హండ్రెడ్ లీగ్‌లో అబ్రార్ ఆడకపోవచ్చు. ఆ లీగ్ సమయంలోనే పాక్ రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా విండీస్‌తో తలపడనుంది. వేలంలో పాల్గొంటే భారీ మొత్తం వస్తుంది. అబ్రార్ తరఫున అతడి ఏజెంట్ ది హండ్రెడ్ లీగ్ వేలంలో పేరు నమోదు చేశాడు. పాక్ క్రికెట్ బోర్డు నుంచి ఎన్‌వోసీ వస్తుందనే నమ్మకంతో ఉన్నాడు. పీసీబీతో అతడికి మంచి రిలేషన్ ఉంది. కానీ అంతర్జాతీయ మ్యాచ్‌ల షెడ్యూల్ నేపథ్యంలో అబ్రార్ ది హండ్రెడ్ లీగ్‌లో ఆడే అవకాశాలు 50 శాతం మాత్రమే ఉన్నాయి. ఎన్‌వోసీ ఇవ్వకపోతే ఈసారి లీగ్‌లో ఆడే అవకాశం అతడికి ఉండదు' అని పీసీబీ వర్గాలు తెలిపాయి. కాగా ది హండ్రెడ్ లీగ్ జులై 21 నుంచి ఆగస్టు 16 వరకు జరగనుంది. వెస్టిండీస్ పర్యటనకు పాక్ కూడా జులై 15న వెళ్లనుంది. ఆగస్టు 7 వరకు రెండు టెస్టులు ఆడనుంది.











# సంజయ్-నోరా ఫతేహి ఇరగదీశారు

ధ్రువ్ సర్జా హీరోగా కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ నిర్మిస్తున్న చిత్రం 'కేడీ : ది డెవిల్'. ప్రేమ్స్ దర్శకత్వం వహిస్తున్నారు. సంజయ్ దత్, శిల్పా శెట్టి, వి. రవిచంద్రన్, రమేష్ అరవింద్, రీష్మా నానయ్య తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. చిత్ర బృందం ప్రొమోషన్స్ షురూ చేసింది. ఈ సందర్భంగా 'జరిపెయ్ నాతో పండుగ జరిపెయ్' అంటూ సాగే మంచి ఊపునిచ్చే మాస్ బీట్ సాంగ్ విడుదల చేశారు. నోరా ఫతేహి, సంజయ్ దత్ కాంబోలో రూపొందిన ఈ సాంగ్ యూత్‌ను ఉర్రూతలూగించేలా ఉంది. అర్జున్ జన్య మాస్ బీట్ కి మంగ్లీ గానం అదనపు ఆకర్షణగా నిలిచింది.

